www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 3 అక్టోబర్ 2024

5

కాకినాడ

ఉచిత ఇసుక హామీ అమలుకు 4న ధర్నా

ప్రజాశక్తి-కాకినాడ

రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 4 న సిపిఎం రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం వలే కాక అవినీతిని అరికట్టి ఉచిత ఇసుక హామీ అమలు చేస్తామని ప్రకటించిందన్నారు. ఆచరణలో ఇసుక సరఫరా నిలిచిపోయి, నిర్మాణ రంగ కార్మికులు పనులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మరొక ప్రక్క సామాన్య, మధ్యతరగతి ప్రజలకు సొంతింటి కల కూడా కలగానే మిగిలిపోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.

అంతా కల్తీ మయం

- నాసిరకం, ఆపై మళ్లీ అదే నూనె వినియోగం
- ప్రమాదకర రంగులు, రసాయనాల వాడకం
- హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ఇష్టారాజ్యం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

మీరు హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు వెళ్లి నోరు ఊరించే ఆహార పదార్థాలను ఆరగిస్తున్నారా.? వేడిగా, కారం కారంగా ఉండే బజ్జీలు, ఘాటుగా వాసన వస్తున్న నూడిల్స్, ఫ్రైడ్ రైస్, సమోసాలు ఇష్టంగా తింటున్నారా.? రుచిగా, చూడడానికి ఆకర్షణీయంగా కనిపిస్తున్న వివిధ రకాల ఫుడ్స్ తరచూ వాడుతున్నారా అయితే ఒక్కసారి ఆలోచించండి. ఆహార పదార్థాలు రుచి ఎక్కువగా ఉండడం కోసం ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వాహకులు ప్రమాదకర రసాయనాలను వినియోగిస్తున్నారని ఎప్పుడైనా గమనించారా? మీ ఆరోగ్యాలను నాశనం చేస్తున్నాయని ఏనాడైనా ఆలోచించారా.? దాదాపు 90 శాతం దుకాణాల్లో కల్తీ, నాసిరకం ఆయిల్ వినియోగించడమే కాక రుచి, సువి కోసం కెమికల్స్ విరివిగా వాడుతున్నారని అధికారుల పరిశీలనలో వెల్లడవుతోంది.

పదే పదే అదే నూనె

కాకినాడ సిటీలో చిన్నా, పెద్దా కలిపి దాదాపు 500, తుని, పిఠాపురం, పెద్దాపురం, సామర్లకోట, పట్టణాలు ఇతర మండల కేంద్రాలాల్లో మరో 1500 వరకూ హోటళ్లు,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, వివిధ రకాల ఫుడ్ కోర్టులు నడుస్తున్నాయి. ఇవి కాకుండా అన్ని గ్రామాల్లోనూ బజ్జీలు, నూడుల్స్, స్వీట్స్ స్టాల్స్, ఇతర తినుబండారాల దుకాణాలు వందల సంఖ్యలో ఉన్నాయి. ఇవన్నీ ఆయిల్‌తో చేసే వివిధ అనేక రకాల తినుబండారాలను తయారు చేస్తున్నారు. పలు హోటళ్లు, స్వీట్ స్టాల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, ఇతర తినుబండారాల షాపుల్లో యథేచ్ఛగా నాసిరకం నూనెలను వినియోగించడమే కాక వాడిన నూనెలను పలుమార్లు మరిగించి మరిగించి నిబంధనలను పక్కన పెడుతున్నారు. ఒకసారి వాడిన వంట నూనెను మూడు సార్లకంటే ఎక్కువగా వాడకూడదు. ఎక్కువసార్లు నూనెను మరిగిస్తే అందులోని భౌతిక, రసాయన, పోషక, ఇంద్రియ లక్షణాల్లో మార్పు వస్తుంది. నూనె నాణ్యతలో టిపిసి శాతం లోపిస్తే అనేక అనర్థాలు కలుగుతాయని వైద్యులు సూచిస్తున్నారు. 25 శాతం మించితే బిపి పెరిగి గుండె, కాలేయం వ్యాధులు ఉత్పన్నం అవుతాయని చెబుతున్నారు.

రంగులు, రసాయనాలు

ఆరోగ్యానికి హాని కలిగించే టేస్టింగ్ సాల్ట్, కాల్షియం కార్బైడ్ వంటి ప్రమాదకరమైన రసాయనాలను అందరూ తినే ఆహార పదార్థాల్లో వాడుతున్నా వినియోగదారులు అవేమీ పట్టించుకోవడం లేదు. మరోవైపు అధికారుల నియంత్రణ కూడా పూర్తిగా కొరవడిన నేపథ్యంలో వారి ఇష్టారీతిన వంటకాలు తయారీ, అమ్మకాలు సాగిస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు. రోజులు తరబడి ఫుడ్ నిల్వ ఉంచేందుకు కలర్ కోటింగ్ ఇస్తున్నారు. ముఖ్యంగా బేకరీల్లో స్వీట్స్ కేకులకు వాడుతున్న రంగులు, కెమికల్స్ ఆరోగ్యాన్ని నాశనం చేస్తున్నాయి. బార్లు రెస్టారెంట్లు దాబాల్లో ఫుడ్ బాగా రుచిగా ఉండేందుకు వివిధ రకాల కెమికల్స్ వాడుతున్నట్లు సమాచారం.

అధికారుల పర్యవేక్షణ గాలికి

లైసెన్సులు లేకపోయినా అనేక చోట్ల విచ్చలవిడిగా ఆయా ఫుడ్ సెంటర్లు నడుస్తున్నాయి. నిబంధనలకు నీళ్లు వదిలి ఇష్టారీతిన అమ్మకాలు సాగిస్తున్నా అధికారుల పర్యవేక్షణ కనిపించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫుడ్ కంట్రోల్ అధికారుల సిబ్బంది కొరత వల్ల కాకినాడ జిల్లాలో పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయలేకపోతున్నారు. కీలకమైన శాఖకు సరిపడా సిబ్బంది లేరు. ఉన్న వారికి కూడా సొంత వాహనాలు కూడా లేవు. దాంతో ప్రజారోగ్యాన్ని పర్యవేక్షించే దిక్కు లేకుండా పోతుంది.

విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

ధర్నాలో పాల్గొన్న ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు

విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట వేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన దీక్షలు రెండవ రోజుకు చేరుకున్నాయి. ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంటును 32 మంది విద్యార్థుల ప్రాణ త్యాగాలతో, 67 మంది ఎంపీల రాజీనామాలతో, 30 గ్రామాల రైతుల 32 వేల ఎకరాల భూముల త్యాగంతో సాధించుకున్నామని గుర్తు చేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలలో ఉత్పాదకత ఉండదని, సామర్థ్యం మేరకు ఉద్యోగులు పనిచేయరని ప్రచారం చేస్తున్న కార్పొరేట్, భూర్జువా మేధావులు విశాఖ ఉక్కు పరిశ్రమలో తయారయ్యే నాణ్యమైన ఉక్కును ప్రైవేటు ఉక్కు సంస్థలు ప్రజలకు ఎందుకు అందించలేకపోతున్నాయో సమాధానం చెప్పాలన్నారు. సొంత గనులు లేకపోయినా మదుపరులకు అవసరం మేరకు అందించిన సంవత్సరాలలో 120 శాతం సామర్థ్యంతో పనిచేయటం కనిపించలేదా అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వీరావేశంతో జగన్ ప్రభుత్వాన్ని విరుచుకు పడిన పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఇప్పుడు ఉక్కు పరిశ్రమలోని 4 వేల మంది కాంట్రాక్టు కార్మికులను తొలగిస్తుంటే ఎందుకు మాట్లాడటం లేదన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఉద్యోగులను ఇతర రాష్ట్రాలకు బలవంతపు ట్రాన్స్‌ఫర్ చేస్తుంటే ఉద్దేశపూర్వకంగా మౌనం ఎందుకు వహిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పరిశ్రమలో పెట్టిన ప్రైవేట్ సంస్థలకు ఖనిజ ఇనుము కేటాయిస్తూ, ప్రజల సంపదతో నిర్మించిన, త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కుకు సొంత గనులు కేటాయించకుండా నష్టాలొస్తున్నాయని, సెంటిమెంటుతో ఆలోచించకూడదని చెప్పటం మానుకోవాలని హెచ్చరించారు. బిజెపి విధానాలను వంటబట్టించుకుని ఆంధ్రా ప్రజలను మత ప్రాతిపదికన విడదీసేందుకే ఆధారాలు చూపలేని లడ్డు కల్తీ వ్యవహారం తెరమీదకు తీసుకువచ్చారని సుప్రీంకోర్టు ప్రశ్నలతో స్పష్టమవుతోందన్నారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐఎఫ్‌టియుసి జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి రాజు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుబండి చంద్రావతి, ఎఐసిటియు రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యనారాయణ, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి గుబ్బల ఆదినారాయణ ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు సంజయ్, వాసు, రూరల్ కమిటీ సభ్యుడు రోహిత్, పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు దూసర్లపూడి రమణరాజు, మధ్యపాన నిషేధ కమిటీ నాయకులు సూర్యనారాయణ, సర్పంచ్ ఫ్రగతిల్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, హ్యూమన్ రైట్స్ మెంబర్ ఎస్.అప్పారావు దీక్షకు మద్దతు తెలిపారు.

వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నెరవేర్చాలని వాలంటీర్లు విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో గడిగట్ల సత్తిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు వాలంటీర్లు మాట్లాడుతూ ఎన్నికల ముందు సిఎం చంద్రబాబు వాలంటీర్లకు నెలకు రూ 10 వేలు వేతనం ఇస్తామని, వాలంటీర్లను కొనసాగిస్తామని చెప్పారని ఆ హామీని నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు మండల కార్యదర్శి డి క్రాంతి కుమార్ మాట్లాడుతూ వాలంటీర్లను గత ప్రభుత్వం వాడుకుని వదిలేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం వాలంటీర్లను కొనసాగించడంపై ఒక్కొక్కరూ ఒక్కొక్క రకంగా మాట్లాడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు వాలంటీర్లను విధుల్లోకి తీసుకుని, నెలకు రూ 10 వేలు వేతనం ఇచ్చి హామీని నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రవి, బంగారయ్య, రమణమ్మ, దివ్య, రామ్మూర్తి పాల్గొన్నారు.

ఘనంగా ఎల్ఐసి ఏజెంట్ల దినోత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ (ఎల్ఐఎఎఫ్ఐ) ఏర్పడి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో బుధవారం ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీనియర్ ఏజెంట్లను ఘనంగా సన్మానించారు. అనంతరం స్థానిక లెక్చరర్స్ కాలనీలోని రోటరీ బ్లడ్ బ్యాంక్‌లో ఏజెంట్లు రక్తదానం నిర్వహించారు. రాజమండ్రి డివిజన్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు రావుల మాధవరావు, కోశాధికారి పిండి రెడ్డమ్మ, ఇసి సభ్యులు కూసుమంచి కృష్ణంరాజు, పెద్దాపురం బ్రాంచ్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అప్పాన నాగేశ్వరరావు, కార్యదర్శి గొండేల జగదీశ్వరరావు, కోశాధికారి బిఎస్ఆర్ శాస్త్రి, ఉపాధ్యక్షులు కొండపల్లి అర్జునరావు, సహాయ కార్యదర్శులు వాసంశెట్టి గంగ, మొండి భానుమతి, గౌరవాధ్యక్షులు ఎస్.గౌరీపతి, గోరింట అబ్బులు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్వి.సత్యనారాయణ (బుజ్జి) పాల్గొన్నారు.

విచ్చలవిడిగా మాంసం, చేపల విక్రయాలు

ప్రజాశక్తి-సామర్లకోట

సామర్లకోటలో మాంసం విక్రయాలు

గాంధీ జయంతి రోజున మాంసం, చేపల విక్రయాలను జరుపకూడదని ఖచ్చితమైన నిబంధన ఉన్నప్పటికీ సామర్లకోటలో బుధవారం విచ్చలవిడిగా వాటి విక్రయాలు కొనసాగాయి. అయితే అవేమీ పట్టనట్టు అధికారులు మౌనం వహించారు. సామర్లకోట పట్టణంలోని జగనన్న కాలనీ వద్ద ఉన్న దుకాణంలో, పలు సెంటర్లలో కోడి మాంసం విక్రయాలు పెద్దఎత్తున జరిగాయి. ఇవన్నీ బహిరంగంగానే జరిగినా అధికారులు మాత్రం ఏమీ పట్టనట్టు వ్యవహరించారు. దీంతో ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తమాయ్యాయి. దేశ భక్తికి, బాపూజీ కలలకు ఇలాగేనా గౌరవం ఇచ్చేదని పలువురు ప్రజలు ప్రశ్నించారు.

మహాత్మా గాంధీకి ఘన నివాళి

కాకినాడలో గాంధీకి నివాళులర్పిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా బుధవారం జిల్లావ్యాప్తంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ సత్యం, అహింస అస్త్రాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి పేర్కొన్నారు. కలెక్టరేట్ ఆవరణలోని గాంధీ విగ్రహానికి జెసి రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్.భావన, డిఆర్ఒ డాక్టర్ తిప్పేనాయక్‌తో కలిసి ఆయన నూలు దండ, పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు వారు పూలమాలువేసి, పుష్పాంజలి ఘటించారు.

కాకినాడ రూరల్ మండలం, వలసపాకల, సుందరయ్య కాలనీలో పేదలు, కార్మికుల పిల్లలకు ఉచిత ట్యూషన్ సెంటర్‌ను సిఐటియు మండల కన్వీనర్ టి.రాజా అధ్యక్షతన ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. సుందరయ్య కాలనీ పేదలు, కార్మికుల పిల్లలకు ఉచితంగా ట్యూషన్ సెంటర్ ఏర్పాటు చేయడం చాలా మంచి కార్యక్రమం అన్నారు. ఈ అవకాశాన్ని కాలనీవాసులందరూ ఉపయోగించుకుని మంచి స్థాయికి ఎదగాలి అన్నారు. అందరూ చదువుకోవడం ద్వారానే ఈ సమాజాన్ని మార్చగలము అన్నారు. కార్మికుల పిల్లలు చదువుకోవడం కోసం సిఐటియు కార్యాలయాన్ని ట్యూషన్ సెంటర్ గా మార్చడం మంచి ఆలోచన అన్నారు. చేయూత సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మొండి రవికుమార్ మాట్లాడుతూ చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ 14 రకాల సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు. అనంతరం పిల్లలందరికీ నోట్ బుక్స్, పెన్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు తిరుమలశెట్టి నాగేశ్వర రావు, ఏపీఎస్పీ స్కూల్ హెచ్ఎం పి.మధు కుమార్, ట్యూషన్ సెంటర్ టీచర్ లక్ష్మి, చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ నాయకులు చింతా నారాయణ మూర్తి, సురభి శారద, కందుకూరి పాల్ రాజు, పిల్లి గోవింద రాజులు, పవన్ కళ్యాణ్, సిఐటియు నాయకులు మేడిశెట్టి వెంకటరమణ, సిహెచ్ శ్రీహరి, డి సత్యనారాయణ, వి. సత్తిబాబు, సురేష్, నూకరాజు, శ్రీను, రాంబాబు, బలరామ్, సంగీతరావు, పాల్గొన్నారు.

రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ విశ్రాంత అధికారి చింతపల్లి సుబ్బారావు, అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, జి.కృష్ణమోహన్, ఎస్.శ్రీనగేష్ పాల్గొన్నారు.

రమణయ్యపేట వైద్యనగర్‌లో మాజీ మంత్రి కన్నబాబు నివాసం వద్ద మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కురసాల సత్యనారాయణ, ఎంపిపి బందిలి విరీషా, నేమాం సర్పంచ్ రామదేవు సూర్యప్రకాశ్, మాకినీడి శేషుకుమారి, నల్లబిల్లి సుజాత, ఎం.కష్ణంరాజు, రావూరి వెంకటేశ్వరరావు, కడియాల చినబాబు, చిల్లి దేవరాజు, పెనుమాల ధర్మారావు, కర్రి చక్రధర్, నాగబాబు, కొండలరావు, జాన్ ప్రభాకర్, వాసిరెడ్డి సూరిబాబు, నక్కా సత్తిబాబు, నల్ల రాణి శ్రీను, మేడిశెట్టి లక్ష్మీ, భువనేశ్వరి, కొప్పిశెట్టి భవాని, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు మార్కెట్ సెంటర్‌లో గాంధీజీ విగ్రహానికి ఎంఎల్ఎ వరుపుల సత్య ప్రభ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాళ్ల విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తాళ్లరేవు ఎంపీ గంటి హరీష్ మాధుర్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో గాంధీ జయంతి సందర్భంగా ప్రిన్సిపల్ పి.పద్మావతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పద్మావతి గురుకుల పాఠశాలలో సమస్యలను వారి దృష్టికి తీసుకు వచ్చారు. పాఠశాలకు సరిపడినంత సిబ్బంది, సౌకర్యాలు లేవని చిన్నపాటి వర్షానికి ప్రాంగణం జలమయం అవుతుందని డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. వంటశాలలో అన్నం వార్చిన గంజి పోవడానికి దారి లేదని దీనివల్ల దుర్గంధం వెదజల్లుతుందని తెలిపారు. పాఠశాల ప్రవేశం నుంచి రహదారి సౌకర్యం లేక విద్యార్థులు నానా ఇక్కట్లు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రహరీ గోడ కూలిపోవడం వల్ల విద్యార్థులకు రక్షణ కరువైందని తెలిపారు. గురుకుల పాఠశాల సంక్షేమానికి నిధులు కేటాయించాలని కోరారు. అన్ని సౌకర్యాలూ మెరుగు పరుస్తామని ఎంపీ హరీష్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాయుడు సునీత, మాజీ ఎంపిపి మందాల గంగ సూర్యనారాయణ, ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, టిడిపి నాయకులు కట్టా త్రిమూర్తులు, వాడ్రేవు వీరబాబు, పొన్నమండ రామలక్ష్మి, నరాల రాంబాబు, ధూళిపూడి బాబీ, నడింపల్లి వినోద్, కొత్తూరు కాశి, ఉంగరాల వెంకటేశ్వరరావు, గుత్తుల సాయి, టి.లక్ష్మణరావు, పిల్లి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

గండేపల్లి మండల కేంద్రంలో శివాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి గండేపల్లి ఎస్ఐ శివనాగు, వెలమాటి కాశి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో, ఎంపిడిఒ బిఎస్‌కె.రామన్ ఆధ్వర్యంలో ఎంపిపి చలగళ్ల దొరబాబు గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మురారి గ్రామంలో సచివాలయంలో ఉప సర్పంచ్ జాస్తి వసంత్ నివాళులర్పించారు. ఇప్పర్ల బాబీ, చాగంటి సత్యనారాయణ, కంటిపూడి రామయ్య ఆళ్ల సత్తిబాబు, వెంపాటి సతీష్, మాగంటి బాబీ, పసుమర్తి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురం సిపిఎం, సిఐటియు, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో స్థానిక ఉప్పాడ బస్టాండ్ సెంటర్‌లో గాంధీ విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు కె.చిన్న, కోనేటి రాజు, మణి, భాస్కర్, బాబ్జి మాట్లాడారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి మతోన్మాద శక్తుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన అమరజీవి గాంధీ అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడమే గాక లౌకిక దేశంగా మెలగాలని, ప్రజలే పాలకులును ఎన్నుకోవాలని, ప్రజల అభ్యున్నతకి కులమతాలు భేదాలు లేని గ్రామ స్వరాజ్యం రావాలని కళలుగన్న వ్యక్తి గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాలు, సిపిఎం నాయకులు జి.వీరబాబు, విశ్వనాథం, నాగేశ్వరరావు, రాజుబాబు, శ్రీను, స్టాలిన్, గోవిందాచారి సూర్యనారాయణ, పోశయ్య, రవి, రాజేష్, నాగు, మణికంఠ, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోట పలు జయంతి కార్యక్రమాల్లో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహాలకు, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ డి.శ్రీ లలిత, ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు పాల్గొన్నారు. గణపతి నగరం వాటర్ ట్యాంకర్ వద్ద, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సామర్లకోట గాంధీ బొమ్మ సెంటర్లో మహాత్మా గాంధీ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి నాయకులు నివాళులర్పించారు. స్టేషన్ సెంటర్లోని గాంధీ విగ్రహానికి రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిబిదేవంలో పంచాయతీ సర్పంచ్ నీలపాల సత్యనారాయణ, ఎంపిటిసి మలకల సూరిబాబు, హుస్సేన్‌పురంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు చల్ల బుజ్జి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో డాక్టర్ గోరకపూడి చిన్నయ్య దొర, విత్తనాల వెంకటరమణ, మున్సిపల్ వైస్ చైర్మన్లు ఊబా జాన్ మోజెస్, గోకిన సునేత్ర దేవి, కౌన్సిలర్లు పాగా సురేష్ కుమార్, పిట్టా సత్యనారాయణ, నేతల హరిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, బలుసు వాసు, రవిచంద్ర ప్రసాద్, వల్లూరి దొరబాబు, అందుగుల జార్జి చక్రవర్తి, జనసేన నాయకులు సరోజ వాసు, మంచెం సాయి, పిట్టా జానకి రామారావు, పెంకె వెంకటలక్ష్మి, సాయి, గణేష్, పాల్గొన్నారు.

కరప మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి శ్రీలక్ష్మి సత్తిబాబు, జెడ్‌పిటిసి యాళ్ల సుబ్బారావు, ఎంపిడిఒ అప్పారావు నివాళులర్పించారు.

పెద్దాపురం పట్టణం, మండల పరిధిలోని గ్రామాల్లో బుధవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ పార్కులో గాంధీ విగ్రహానికి చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, కమిషనర్ కెవి.పద్మావతి, ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ శ్రీరమణి, గుడివాడ, కాండ్రకోట, పులిమేరులో ఆయా ప్రాంతాల వారు, పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుద్ధా శ్రీనివాస్, అరుణ్ కుమార్, గడిగట్ల సత్తిబాబు, డి.కృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కార్టూ'నిజం'

పలుచోట్ల స్వచ్ఛతాహి సేవ

ప్రతి గ్రామాన్నీ స్వచ్ఛతంగా తీర్చిదిద్దాలని పలువురు పిలుపు ఇచ్చారు. బుధవారం పలుచోట్ల స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ రూరల్ జిల్లాలోని ప్రతి గ్రామాన్ని స్వచ్ఛతా గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అన్నారు. రూరల్ మండలం వాకలపూడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ షణ్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతుల సందర్భంగా మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా పరిషత్ సిఇఒ వివివిఎస్.లక్ష్మణ రావు, జిల్లా పంచాయతీ అధికారి కె.భారతి సౌజన్య ఇతర అధికారులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులు, విద్యార్థులతో కలిసి స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లోని విజేతలకు కలెక్టర్ బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం వాకలపూడి గ్రామంలో గ్రీన్ అంబాసిడర్ గా ఉత్తమ సేవలు అందించిన నలుగురు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. పాఠశాల ఆవరణంలోని మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ మండలం ప్రత్యేక అధికారి, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి జె.సత్యవతి కాకినాడ రూరల్ మండలం ఎంపిడిఒ కె.స్వప్న పాల్గొన్నారు.

కరప గ్రామంలో స్వచ్ఛతాహి సేవపై గ్రామ సభ నిర్వహించారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చెత్తతో సంపద కేంద్ర వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంపిడిఒ కె.అప్పారావు ఆధ్వర్యంలో ప్రమాణం చేయించారు. అనంతరం మొక్కలను నాటారు. గ్రామ సర్పంచ్ ఆశాజ్యోతి, ఎంపిపి శ్రీలక్ష్మి, జెడ్‌పిటిసి యాళ్ల సుబ్బారావు, ఎంపిడిఒ అప్పారావు, పంచాయతీ కార్యదర్శి సునీల్, ఇఒపిఆర్డి సత్యనారాయణ, గ్రామ సర్పంచులు రామారావు, చింత బుజ్జి, విజయరాయుడుపాలెం సర్పంచ్ రాఘవ, కరప పంచాయతీ సిబ్బంది, ఆశా వర్కర్స్, అంగన్వాడీ లు, డ్వాక్రా యానిమేటర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సామర్లకోట మున్సిపాలిటీలో పని చేస్తున్న పలువురు పారిశుధ్య కార్మికులకు ఉత్తమ సేవా పురస్కారాలను అందజేశారు. గాంధీ జయంతి సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పురస్కారాలను మున్సిపల్ ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి అందజేశారు. ఇటీవల విజయవాడ వరదల ప్రాంతంలోనూ, స్థానికంగా ఏలేరు వరద ప్రాంతాల్లో రాత్రనక, పగలనక కష్టపడి పారిశుధ్య సేవలు అందించిన సందర్భంగా సుమారు 15 మంది కార్మికులకు ప్రశంసా పత్రాలు, నూతన వస్త్రాలను అందజేసి వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఊబా జాన్ మోసెస్, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, కౌన్సిలర్లు బలుసు వాసు, పాగా సురేష్ కుమార్, పిట్టా సత్య నారాయణ, పితాని కష్ణ, మర్రి శేషారావు, వైసీపీ నాయకులు గంగిరెడ్డి కృష్ణమూర్తి, చిట్టిమాని శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, సానిటరీ మేస్త్రీలు, కార్మికులు పాల్గొన్నారు.

గండేపల్లి ఆదిత్య యూనివర్సిటీ విద్యార్థులు కాకినాడలోని ఎన్‌టిఆర్ బీచ్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి, పరిసరాలను శుభ్రం చేసినట్టు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సాగర తీరంలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి డంపింగ్ యార్డ్‌కు పంపించినట్లు జెఎన్‌టియు ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి.శ్యామ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్. ఆఫీసర్ బి.రాంబాబు, పరిణయశ్రీ, ప్రశాంతి, విద్యార్థులు, జాతీయ సేవా పథఖ: వాలంటీర్స్ పాల్గొన్నారు.

సూరంపాలెంలో గల పవర్ గ్రిడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ వాకథాన్ ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ వాకథాన్ ర్యాలీ నిర్వహించారు. ఇందులో డిజిఎం పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛతపై అవగాహన కలిగి ఉండాలని, మన ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుకుంటామో పరిసరాలను కూడా అంతే శుభ్రంగా ఉంచుకోవాలని, ఇది సమాజ శ్రేయస్సుకి తోడ్పడుతుందని తెలిపారు. ర్యాలీకి ముందుగా రహదారికి ఇరువైపులా శ్రమదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు కోటేశ్వరరావు, ఎఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

తాళ్లరేవులో కార్మికులను సత్కరిస్తున్న ఎంపీ హరీష్ మాధుర్

తాళ్లరేవు మండలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో స్వచ్ఛతాహి సేవ ముగింపు కార్యక్రమంలో ఎంపీ గంటి హరీష్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు చొల్లంగిపేట పంచాయితీ పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీ గంటి హరీష్ మాధుర్ విలేకరులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ తలపెట్టిన స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు పరిశుభ్రత కోసం బాధ్యతగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ మట్టపర్తి అనుపమ, తహశీల్దారు పితాని త్రినాథ్, ఇఒపిఆర్‌డి మల్లాడి భైరవమూర్తి, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పద్మావతి, ఆర్ఐ రామకృష్ణ, స్థానిక పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఆభరణాలు స్వాధీనం : ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి-కొత్తపేట

రూ.13 లక్షలు విలువ చేసే బంగారు, వెండి నగలను స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్ తెలిపారు. ఈ మేరకు ఇద్దరు నిందితులను బుధవారం స్థానిక పోలీసుస్టేషన్లో విలేకర్ల ముందు హాజరు పరిచారు. మండల పరిధిలోని కొత్తపేట బ్యాంకు కాలనీకి చెందిన ఆర్.అనురాధ మే 5వ తేదీన సాయంత్రం తన కుటుంబ సభ్యులతో కలిసి రాజమహేంద్రవరం బంధువులు ఇంటికి వెళ్లారు. తిరిగి మే 9న ఇంటికి వచ్చి చూడగా ఇంటి తలుపులు బద్దలు కొట్టి బీరువాలో ఉన్న బంగారు వెండి వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు గ్రహించారు. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ ఎం.అశోక్ కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పి బి.కష్ణారావు ఆదేశాల మేరకు కొత్తపేట ఎస్డిపిఒ వై.గోవింద్ రావు ఆధ్వర్యంలో రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్, కొత్తపేట ఎస్ఐ జి.సురేంద్ర సిబ్బంది కొత్తపేటలో విచారణ చేశారు. విచారణలో భాగంగా కొత్తపేట మండలం వాడపాలెం గ్రామానికి చెందిన బండారు మణికంఠ, చింతపల్లి వెంకట రాజు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి బంగారు వెండి వస్తువులను రికవరీ చేసినట్లు సిఐ తెలిపారు సమావేశంలో సిఐ సిహెచ్ విద్యాసాగర్, ఎస్ఐ జి.సురేంద్ర, అడిషనల్ ఎస్ఐ ఎన్వి.త్రిమూర్తులు సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం విక్రేతల అరెస్ట్

ప్రజాశక్తి-యంత్రాంగం

మద్యం విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను బుధవారం పోలీసులు అరెస్ట్ చేశారు.

మామిడికుదురు: గాంధీ జయంతి సందర్భంగా మద్యం విక్రయిసున్న వ్యక్తి అరెస్టు రిమాండ్ కు తరలించి నట్లు నగరం ఎస్ఐ చైతన్య కుమార్ తెలిపారు . నగరం గ్రామానికి చెందిన వానరాసి నరసింహారావు మద్యం షాపులు సెలవు కారణంగా నిన్ననే మద్యం బాటిల్ కొనుగోలు చేసి వాటిపై అధిక లాభం వేసుకుని తన ఇంటి వద్ద అమ్ముతున్నాడని నగరం ఎస్ఐకి సమాచారం అందింది. నిందితుడని మధ్యవర్తుల సమక్షంలో అరెస్టు చేసి అతని వద్ద నుండి రూ.9780 విలువగల 60 మద్యం బాటిల్లను సీజ్ చేశారు. అదేవిధంగా నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. **కాట్రేనికోన** మద్యం అమ్ముతున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అవినాష్ తెలిపారు. నడవపల్లి గ్రామానికి చెందిన కాశి ఊర్మిళ చక్రధర్ రావు యానాం మద్యాన్ని అమ్ముతుండగా 9 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసిట్టు ఎస్ఐ తెలిపారు. బలుసుతిప్పలో అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకొని వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు ఎస్క్మి అవినాష్ తెలిపారు. గ్రామానికి చెందిన సంఘాని వీరబాబు అక్రమంగా యానం నుంచి మద్యాన్ని తీసుకుని వచ్చి అమ్ముతుండగా పట్టుకున్నారు.

'సాల్వెంట్' అక్రమ నిల్వలపై కేసు

ప్రజాశక్తి- మామిడికుదురు

అక్రమంగా నిలువ ఉంచిన సాల్వెంట్ ఆయిల్పై కేసు నమోదు చేసి ఆయిల్ ను సీజ్ చేసినట్లు నగరం ఎస్ఐ చైతన్య కుమార్ బుధవారం తెలిపారు పాశర్లపూడి లంకకు చెందిన రాచకొండ వెంకటేశ్వరరావు అంతర్వేది పల్లిపాలెంలో సాల్వెంట్ ఆయిల్ బంకునకు సంబంధించి ఏ విధమైన అనుమతులు లేకుండా పాశర్ల పూడి లంక లో తన ఇంటి వద్ద నిల్వ ఉంచిన 9400 లీటర్ల సాల్వెంట్ ఆయిల్ ను విజిలెన్స్ అధికారులు సీజ్ చేశారు. దీనిని సివిల్ సప్లయి డీటీ కి అప్పగించారు. దీనిపై మండల డిటి డి.శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పేకాట శిబిరంపై దాడులు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని గ్రామాలలో బుధవారం ఎస్ఐ ఎస్.రాము తన సిబ్బందితో క లిసి తాడిపూడి గ్రామంలో పేకాట శిబిరంపై దాడి చేశారు. ఈ దాడుల్లో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.5, 200 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని అంగర పోలీస్ స్టేషన్ లో బుధవారం వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదైంది. ఎస్ ఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం లేరు గ్రామానికి చెందిన అవివాహితుడు యరమాటి సుబ్బయ్య అలియాస్ తాతరాజు(40) గత నెల 27న రాజమహేంద్రవరం వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్ళాడు . ఆయన ఇంటికి తిరిగి రాకపోవడంతో బంధువులు, స్నేహితుల, ఇంటి వద్ద గాలించినా ఆచూకీ లభించకలేదు. దీంతో అతని అన్న జాన్ ప్రసాద్ బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

బాలిక అపహరణ : యువకుని అరెస్ట్

ప్రజాశక్తి-రామచంద్రపురం

బాలికను అపహరించిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్చేశారు. బుధవారం పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. రామచంద్రాపురం ప్రణతి కంప్యూటరు కోచింగ్ సెంటర్లో బాలిక(17) కంప్యూటరు ట్రయినింగ్ తీసుకుంటోంది. పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన జుత్తుక స్వాతి కిరణ్ ఆ బాలికను ప్రేమిస్తున్నానని వెంట పడ్డాడు. గత నెల సెప్టెంబర్ 30న స్వాతి కిరణ్ బాలికను కంప్యూటరు సెంటర్ నుండి అపహరించుకుని తీసుకు వెళ్లిపోయినట్లు బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో నిందితుడు స్వాతి కిరణ్ను అక్టోబర్ 1న అరెస్ట్ చేసి 15 రోజుల జ్యుడిసియల్ రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ శ్రీనివాస్ వివరించారు.

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గండేపల్లి

గాయపడిన వ్యక్తి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్టు ఎస్ఐ శివ నాగు తెలిపారు. గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామానికి చెందిన పక్కుర్తి వీరబాబు (53) కూలి పని చేసుకుని జీవిస్తుంటాడు. సెప్టెంబర్ 30న బయట ఉన్న మెట్లు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారీ పడిపోయాడు. తీవ్రంగా గాయపడడంతో కాకినాడ జిజిహెచ్లో చికిత్స పొందుతూ మృతి చెందినట్టు ఎస్ఐ తెలిపారు.

ఘనంగా కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-కాకినాడ

కెవిపిఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సుందరయ్య భవనం వద్ద కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బి.సురేష్ కుమార్ జెండా ఆవిష్కరించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.రాజశేఖర్ పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సంఘం జిల్లా కార్యదర్శి కెఎస్.శ్రీనివాస్ మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడా లేని కులవ్యవస్థ భారతదేశంలోనే ఉందని, తోటి మనిషిని మనిషిగా చూడని అత్యంత హీనమైన దుర్మార్గమైన సంస్కృతి నేటికి మన దేశంలో కొనసాగుతోందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు దాటినా దళితులపై కులవివక్ష , అసమానతలు, అంటరానితనం, దాడులు, హత్యలు, అత్యాచారాలు నిత్యం కొనసాగూతూనే ఉన్నాయన్నారు. 1998లో ఆత్మ గౌరవం, సమానత్వం, కులనిర్మూలన, పోరాట లక్ష్యాలతో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఏర్పడి దళితుల పక్షాన నికరంగ నిలబడి రాజీ లేని పోరాటాలు చేసిందన్నారు. ఏకసభ్య కమిషన్, జస్టిస్ పున్నయ్య కమీషన్ సిఫార్సులు, శ్మశానాల సమస్య పరిష్కారం కోసం జిఒ 1235, దళిత గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సబ్ ప్లాన్ చట్టాన్ని సాధించినట్లు తెలిపారు. దళితులపై దాడులు, వివక్ష రూపాలను అంతమొందించటానికి ఐక్య పోరాటాల ద్వారా కృషి చేస్తోందన్నారు. దళితుల రిజర్వేషన్లు కాపాడుకోవటానికి, రాజ్యాంగాన్ని కాపాడుకోవటానికి, దళితుల చట్టాలను, హక్కులను రక్షించటానికి దళితులందరికీ సమాన అవకాశాలు, సమాన హక్కులు ఉండాలని ఐక్యత పోరాటాలకు కెవిపియస్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కె.సింహాచలం, జిల్లా కమిటీ సభ్యులు కె.పద్మనాభం, ఎన్.రాజు, బి.రవికుమార్, జి.ప్రసాద్, శ్రీను, ఎ.ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

మద్యపాన విముక్తి ప్రభుత్వ బాధ్యత

ప్రజాశక్తి-కాకినాడ

దీక్షకు మద్దతిచ్చిన ఎంఎల్సి ఇళ్ల వెంకటేశ్వరరావు

మద్యపాన విముక్తి కోరుతూ కాకినాడ జిల్లా కలెక్టరేట్ వద్ద ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యాన బుధవారం నిరాహార దీక్ష చేపట్టారు. మద్యపాన విముక్తికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించి ప్రచార నిర్వహణ, నియంత్రణ చేయాలని కోరింది. ప్రభుత్వ, ప్రయివేటు, గుడి, బడి, మార్కెట్, రద్దీ ప్రాంతాల్లో మద్యం దుకాణాలు లేకుండా చేయాలని కోరారు. మద్యం ఆదాయంలో పది శాతం వెచ్చించి మద్యపాన వ్యతిరేకతకు ప్రచారం చేయాలని డిమాండ్ చేశారు. వీధి వీధికి ప్రచార సంఘాలు వెళ్లి మద్యపాన విముక్తికి చైతన్య ప్రచారం చేపట్టాలని పిలుపు నిచ్చారు. డాక్టర్ నక్కా సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ దీక్షా శిబిరంలో ఎంఎల్సి ఇళ్ల వేంకటేశ్వరరావు మాట్లాడుతూ మదాన్ని ప్రభుత్వం ఆదాయ వనరుగా చూడటం మానుకోవాలన్నారు. ప్రయివేటు దుకాణాల వల్ల బెల్ట్ షాపులు ముదిరే అవకాశం ఉందన్నారు. పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజికవేత్త దూసర్లపూడి రమణ రాజు, బౌద్ధ సంఘం అధ్యక్షురాలు భానుమతి, జెవివి రాష్ట్ర నాయకులు జిఎస్శర్మ మాట్లాడారు. సిపిఐ జిల్లా నాయకుడు తోకల ప్రసాద్, సిఐటియు జిల్లా నాయకుడు చెక్కల రాజకుమార్, ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి రంభాల సతీష్, ఐఎన్టియుసి తాళ్లూరి రాజు, లిబరేషన్ లీడర్ గొడుగు సత్యనారాయణ, న్యూడెమోక్రసీ నాయకుడు గుబ్బల వేంకటేశ్వర రావు, జిల్లా కార్యదర్శి శ్రీరామారావు, యూత్ లీడర్ గుర్రం ప్రసాద్, దిశ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యేసురత్నం మాట్లాడారు. వేమగిరి, తలుపులయ్య, చిన్నారి, భవాని, వల్లూరి, పద్మ, కొమ్ము చిట్టిబాబు, కరణం శ్రీనివాస్, మరియమ్మ, నిరహార దీక్షలు చేశారు. మిరియాల చంటి ప్రసాద్ పర్యవేక్షించారు.

ఉపాధ్యాయ ఔన్నత్యానికి కళలు దోహదం

ప్రజాశక్తి-కాకినాడ

మాట్లాడుతున్న ఎంఎల్ సి ఇళ్ల వెంకటేశ్వరరావు

యుటిఎఫ్ 50 స్వర్ణోత్సవాల నేపథ్యంలో బుధవారం, స్థానిక సూర్య కళామందిర్లో ఉపాధ్యాయ రంగ స్థలం పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. యుటిఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్షులు కెవివి.నగేష్ అధ్యక్షతన ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ఎంఎల్సి ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఉపాధ్యాయులు అన్ని రంగాల్లోనూ పరిణతి సాధించేలా కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయుడు తరగతి గదికే అంకితం అయిపోకుండా సమాజంలో జరిగే అన్ని అంశాలనూ అవగాహన చేసుకుని ప్రజలకు, విద్యార్థులకు తద్వారా మంచి సమాజాన్ని నిర్మించేందుకు కషి చేయాలన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న ఉపాధ్యాయ రంగం ప్రస్తుతం సంధి దశలో ఉందని, యుటిఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రతి పోరాటం విజయవంతం అయ్యిందని చెప్పారు. గత 50 సంవత్సరాలుగా నిరూపించబట్టే ఈ రోజున సంఘం ఇంత పటిష్టంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.రవి చక్రవర్తి, రాష్ట్ర కార్యదర్శి టి.అన్నా రాము, జిల్లా గౌరవాధ్యక్షులు ఎంవి.సాయిరాం, అసోసియేట్ అధ్యక్షులు వివి రమణ, ఎం.నాగమణి, పీడీల సంఘం రాష్ట్ర నాయకులు లంక జార్జి జిల్లా ప్రధాన కార్యదర్శి కనపర్తి నూకరాజు, పూర్వపు రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర వర్మ, జిల్లా కార్యదర్శులు వీరబాబు, పివి.సత్యనారాయణ, సూరిబాబు, పెద్దిరాజు, జయ ప్రకాష్, సత్తిబాబు, వివిధ ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

7,200 లీటర్ల డీజిల్ స్వాధీనం

ప్రజాశక్తి- తాళ్లరేవు

కొన్నాళ్లుగా కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నుంచి ఆంధ్ర ప్రాంతానికి అక్రమంగా ఆయిల్ తరలిస్తూ దొంగ వ్యాపారం చేస్తున్న ఆయిల్ మాఫియాకు కోరంగి పోలీసులు చెక్ పెట్టారు.కోరంగి ఎస్ఐ. పి.సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం యానాం నుండి మూడు వ్యాన్లలో అక్రమంగా తరలిస్తున్న 7,200 లీటర్ల డీజిల్ ఆయిల్ను పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. ఆయిల్ తరలిస్తున్న వాహనాల డ్రైవర్లను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు. ఎంఎస్ఒ లక్ష్మి పాల్గొన్నారు.

గర్భిణులకు పోషకాహారం పంపిణీ

ప్రజాశక్తి-పెద్దాపురం

స్థానిక ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి వారం వైద్య సేవల నిమిత్తం వచ్చే గర్భిణులకు మన పెద్దాపురం ఫేస్బుక్ బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాతత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం 150 మంది గర్భిణులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి నరేష్ మాట్లాడుతూ స్థానిక జవహర్లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్లో 2011-12 విద్యా సంవత్సరంలో 10 వ తరగతి చదివిన విద్యార్థుల సహాయ సహకారాలతో ఈ పోషకాహారం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సరిత, సాయి లక్ష్మి, శ్రావణి, చిన్న, నవీన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై కఠిన చట్టాలు

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

యువత జీవితాలను నాశనం చేస్తున్న మాదకద్రవ్యాల నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను రూపొందించాయని న్యాయవాది రవిశంకర్ పట్నాయక్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే జీవితకాలం దానికి బానిస కావడం ఖాయమన్నారు. అడబాల రత్నప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణరాజు, చింతపల్లి సుబ్బారావు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

దాబాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి-గండేపల్లి

జాతీయ రహదారిపై ఉన్న దాబా హోటల్ వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా వాహనాలను పార్కింగ్ చేసేందుకు ప్రదేశాలు ఏర్పాటు చేసుకోవాలని సిఐ వైఆర్కె.శ్రీనివాస్ సూచించారు. బుధవారం తాళ్లూరు మురారి గ్రామాల్లో జాతీయ రహదారిపై ఉన్న దాబాలను సర్కిల్ ఎస్ఐ శివ నాగుతో కలిసి ఆయన పరిశీలించారు. అల్పాహారం, భోజనాలకు, వచ్చే బస్సుల్లో చోరీలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయని, చోరీలు జరగకుండా హోటల్ యాజమాన్యం తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు, లేనిచో హోటల్ యాజమాన్యంపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఘనంగా చెకుముకి సైన్స్ పోటీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా బుధవారం స్థానిక మహారాణి కళాశాలలో మండల స్థాయి చెకుముకి సైన్స్ పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీల్లో పెద్దాపురం పట్టణం, మండల గ్రామాలలోని 20 ప్రభుత్వ, 12 ప్రైవేటు పాఠశాలల నుంచి 2,461 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో సీనియర్స్ విభాగంలో కాండ్రకోట జిల్లా పరిషత్ హైస్కూల్, రాయభూపాలపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్ విజేతలుగా నిలిచాయి. పట్టణ పరిధిలోని శ్రీప్రకాష్ సినర్జీ స్కూల్, మండల పరిధిలోని దివిలి లిఖిత పబ్లిక్ స్కూల్ విజేతలుగా నిలిచాయి. జూనియర్స్ విభాగంలో బిసి వెల్ఫేర్ స్కూల్, చదలాడ జిల్లా పరిషత్ హైస్కూల్, శ్రీప్రకాష్ సినర్జీ స్కూల్, నోబుల్ బ్రెయిన్ ట్రీస్కూల్ విజేతలుగా నిలిచాయి. విద్యార్థులకు మహారాణి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.జ్యోతిర్మయి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ చిన్న, సెక్రటరీ కరుణాకర్, మండల విద్యాశాఖాధికారులు శర్మ, చౌదరి, మహారాణి కళాశాల అధ్యాపకులు డి.గంగాధరుడు, కాకినాడ జిల్లా సైన్స్ అండ్ టెక్నాలజీ కన్వీనర్ బుద్ధా శ్రీనివాస్, పెద్దాపురం చెకుముకి కన్వీనర్ కృష్ణమూర్తి, జెవివి రాష్ట్ర నాయకులు బిఅనంతరావు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిహెచ్సి కమిటీ చైర్మన్గా ఎంఎల్ఎ జ్యోతుల

ప్రజాశక్తి-జగ్గంపేట

మండల కేంద్రమైన జగ్గంపేట గుర్రప్పాలెం రోడ్లో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నూతన అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం బుధవారం నిర్వహించారు. కమిటీ చైర్మన్గా స్థానిక ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ, సభ్యులుగా పాండ్రంకి రాంబాబు, బొడ్డేటి సుమన్, నకిరెడ్డి సూర్యవతి, మానేపల్లి బంగార్రాజు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారిని ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు తీర్మానాలను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ ఆసుపత్రికి మౌలిక వసతులతో పాటు రోగులకు మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా ఆసుపత్రికి వచ్చే రోగులకు ఆర్ఒ ప్లాంట్ ఏర్పాటు చేసి శుద్ధిచేసిన తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేస్తున్నామని, ఆపరేషన్ థియేటర్, ల్యాబ్కి నూతన పరికరాలు తీసుకొస్తామని తెలిపారు. అనంతరం గండేపల్లి మండలం జడ్ రాగంపేట వద్ద నూతనంగా నిర్మించిన ఆసుపత్రిని అభివృద్ధి కమిటీ సభ్యులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అప్పలరాజు, మారిసెట్టి భద్రం, కొత్త కొండబాబు, మూర్తి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

200 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -సామర్లకోట

సామర్లకోట గణపతి నగరం వాటర్ ట్యాంకుల వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ శ్రీ భీమేశ్వర కర్రి కిరణ్మయి నేత్ర సేవా ట్రస్ట్ సాయంతో గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ శిబిరాన్ని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు), లయన్స్ జిల్లా గవర్నర్ ఈదల ఈశ్వర కుమార్ ప్రారంభించారు. ఈ శిబిరంలో 200 మందికి వైద్య పరీక్షలు జరిపి వారిలో 60 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు సరోజ వాసు, నాయకులు మంచెం సాయి, పిట్టా జానకి రామారావు, పెంకే వెంకటలక్ష్మి, తోట సాయి, టిడిపి నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, బలుసు వాసు, గోలి సత్తిరాజు, వల్లూరి దొరబాబు, మెండం సత్రయ్య, లయన్స్ నాయకులు ఎస్ఆర్వైవి.రామలింగ ప్రసాద్, బడుగు బాబీ, కర్రి ఆదినారాయణ రెడ్డి, కాపుగంటి పైదిరత్నం, కురుకూరి సోమేశ్వరరావు, నిమ్మకాయల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి-ఆలమూరు

వివిధ వేషధారణల్లో సిద్ధార్థ స్కూల్ విద్యార్థులు

స్థానిక శ్రీసిద్ధార్థ స్కూల్ ఆలమూరు నందు దసరా ఉత్సవాలు డైరెక్టర్ కె.ముల్లారావు అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విద్యార్థులకు, తల్లితండ్రులకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన మహిషాసుర మర్దనం నాటక ప్రదర్శన చూపరులందిరినీ అలరించింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టా రాజు, పాఠశాల ప్రిన్సిపల్స్ ఎం.ఆర్.ప్రమోదలాల్, టి.కె.సింధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడలకు 'ప్రతిభ' విద్యార్థులు

ప్రజాశక్తి -సామర్లకోట

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్టేట్ మీట్లో సామర్లకోట ప్రతిభ పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎస్వివిజి.ప్రకాష్ చెప్పారు. తొమ్మిదో తరగతి విద్యార్థిని ఎన్.వైష్ణవి-హ్యాండ్ బాల్ అండర్ -17, ఎనిమిదవ తరగతి విద్యార్థిని కె.భువనేశ్వరి-హ్యాండ్ బాల్ అండర్-14, మరియు ఆరవ తరగతి విద్యార్థి చందు కార్తీక్- త్రైక్వాండో అండర్ -14 విభాగాల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారని, వీరు ఈ నెల 6వ తేదీన గుంటూరు, తిరుపతిలో జరిగే పోటీల్లో పాల్గొననున్నారని తెలిపారు. విద్యార్థులు, వారికి తర్ఫీదునిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు మురళీకృష్ణ, సాయిలక్ష్మి, త్రైక్వాండో ట్రైనర్ హరికష్ణను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల డైరెక్టర్ సుధారాణి ప్రకాష్, ప్రిన్సిపల్ టి.సునీత, వైస్-ప్రిన్సిపల్ పి.శ్రీగౌరి విద్యార్థులను అభినందించారు.

వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి- తాళ్లరేవు

వన్యప్రాణులను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని కోరంగి ఫారెస్ట్ రేంజర్ ఎస్ ఎస్ ఆర్ వరప్రసాద్ అన్నారు. వైల్డ్ లైఫ్ వారోత్సవాల్లో భాగంగా బుధవారం కోరింగ టూరిజంలో అటవీ అధికారులు వారోత్సవాలు నిర్వహించారు.

మహనీయులకు ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా స్థానిక గాంధీ పార్కు బొటానికల్ గార్డెన్లో ఆయన విగ్రహానికి ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్ మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ కండవల్లి రామకష్ణ, ఎస్పి రాజశేఖరన్, సిఐ షణ్ముగం, ఎస్ఐలు శేరు నూకరాజు, మురుగానందం బుధవారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. లాల్ బహుదూర్ శాస్త్రి, పుదుచ్చేరి మాజీ శాసనసభాపతి కామిశెట్టి పరశురామ వరప్రసాదరావు నాయుడు జయంతి సందర్భంగా వారి విగ్రహాలకు, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పెరుంతలైవర్ కామరాజ్ నాడర్ వర్ధంతి సందర్భంగా ఫెర్రీ రోడ్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా దుర్గారావు

ప్రజాశక్తి-ఆలమూరు

వైట్ల దుర్గారావు

రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఆలమూరుకు చెందిన కృష్ణ ప్రభాస్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ డైరెక్టర్, పారిశ్రామికవేత్త వైట్ల కనకదుర్గారావు నియమితులయ్యారు. రాష్ట్ర కార్యవర్గం నుంచి ఈ మేరకు ఆయనకు సమాచారం అందించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సమస్యలపై పోరాడి సమస్యల పరిష్కారం చేయటంలో దుర్గారావు కీలక పాత్ర పోషించేవారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రైస్మిల్లర్స్ అసోసియేషన్ ట్రెజరర్గా పనిచేశారు. రైస్ మిల్లింగ్ ఇండస్ట్రీలో 35 ఏళ్ల అపార అనుభవం కలిగి ఉన్నారు. రాష్ట్ర కార్యవర్గంలో జాయింట్ సెక్రెటరీ పదవి కోసం జరిగిన ఎంపికలో రాష్ట్ర నాయకులు వైట్ల కనక దుర్గారావు పేరును సూచించడంతో ఆ మేరకు జాయింట్ సెక్రటరీగా నియమించారు. రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా నియమితులైన వైట్ల కనకదుర్గారావును పలువురు రైస్ మిల్లర్స్, రైతులు అభినందించారు.

దమ్మెన్ను గ్రామసభలో స్వల్ప ఉద్రిక్తత

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాలలో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. ప్రజా ప్రయోగ కార్యక్రమాలకు తీర్మానాలు, 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను జాతీయ ఉపాధి హామీకి సంబంధించి పనులు గుర్తింపు, పనుల కల్పనకు యాక్షన్ ప్లాన్ తదితర అంశాలు చర్చించారు. అన్ని గ్రామాల్లోనూ గ్రామసభలు సజావుగానే పూర్తయ్యాయి. దమ్మెన్ను గ్రామ సభలో తొలుత కూటమి పార్టీల నాయకులు, సర్పంచ్, కార్యదర్శులను గ్రామానికి సంబంధించిన పలు సమస్యలపై ప్రశ్నించారు. సచివాలయం, ఆర్బికె, వెల్నెస్ సెంటర్లకు సంబంధించిన బిల్లులపై సర్పంచ్, కూటమి నాయకులు మధ్య వాగ్వాదం జరిగింది. నిర్మాణ పనులు పూర్తికాకుండానే, సర్పంచ్ కు తెలియకుండానే కాంట్రాక్టర్కు బిల్లు చేసుకునేందుకు కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఎఇలు అనుమతులు మంజూరు చేసేశారన్నారు. ఆయా భవనాల తాలూకు తనకు సుమారు రూ.70 వేలు రూపాయలు రావాల్సి ఉందని సర్పంచ్ తెలిపారు.

పి.గన్నవరంలో గ్రామ సభ

ప్రజాశక్తి-పి.గన్నవరం

పి.గన్నవరం గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ బొండాడ నాగమణి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన గ్రామ సభకు పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని, ప్లాస్టిక్ రహిత సమాజానికి మనమంతా కృషి చేయాలన్నారు. గడచిన 110 రోజుల్లో దాదాపు రూ.12 కోట్ల గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను మన నియోజకవర్గానికి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేటాయించారన్నారు.

'జక్కల'కు సొసైటీ చైర్మన్ పదవి ఇవ్వాలి

తాళ్లరేవు : తాళ్ళరేవు సొసైటీ మాజీ డైరెక్టర్ జక్కల ప్రసాద్ బాబుకు తాళ్ళరేవు సొసైటీ చైర్మన్ పదవి ఇవ్వాలని టిడిపి దళిత నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం గురుకుల పాఠశాలకు వచ్చిన ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, ఎంపీ గంటి హరీష్లకు పలువురు దళిత నాయకులు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మండల దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి దున్నా సుబ్రహ్మణ్యం మాట్లాడారు. జక్కల ప్రసాద్ బాబు పార్టీకి విశేష సేవలు అందిస్తూ తన ఉన్నత ఉద్యోగావకాశాలను కోల్పోయాడని, ఆయనకు సొసైటీ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరారు. తాళ్ళరేవు నుంచి చొల్లంగి వరకు భారీ ర్యాలీగా దళిత నాయకులు తరలివచ్చారు. దీనిపై ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ అందరికీ సమన్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బోయిడి వేణుగోపాల్, వెంటపల్లి ఉమామహేశ్వరి, పటవల మాజీ సర్పంచ్ బీర మాలయ్య, దున్నా మురళి, దడాల భైరవమూర్తి, కావూరి సత్యనారాయణ, జక్కల ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

పాస్పోర్టు పోయినది

NATI PRAVEENA అను నాకు విశాఖ పట్నం పాస్పోర్టు కార్యా లయం అధికారులు ది.10-06-2019న T2647015 నెంబరు గల పాస్పోర్టు మంజూరు చేసారు. సదరు పాస్పోర్టు జిరాక్స్ కాపీలు తీయించుకునేందుకు ది.25-09-2024న మెర్లపాలెం గ్రామం నుండి ఆత్రేయపురం వెళ్తుండగా నా ఒరిజినల్ పాస్పోర్టు పోయినది. గాన నా పాస్పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు అందించగలరని కోరుతున్నాను.

NATI PRAVEENA
W/o. Nati Dharma Rao
D.No. 2-69, SC Colony, Merlapalem,
Atreyapuram Mandal, Dr.B.R.Ambedkar Konaseema Dt. A.P.

దస్తావేజు పోయినవి

ఏలేశ్వరం మండలం ఏలేశ్వరం గ్రామ కాపురస్తులు అయిన మహమ్మద్ అమ్మజీ భర్త సర్కార్ అనే మా తల్లి గారికి సంబంధించి ప్రత్తిపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన దస్తావేజులు నెంబర్ 2295 / 1984 సర్వేనెంబర్ 205/1, లను ది.25-09-2024వ తేదీన జిరాక్స్ నిమిత్తం ఏలేశ్వరం సాయి నగర్లోని మా ఇంటి నుండి బాలాజీ చౌక్ సెంటర్కు ద్విచక్ర వాహనంపై వెళు తుండగా మార్గమధ్యంలో పడిపోయినవి. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్కు తెలియజేయగలరు.

మహమ్మద్ అధికార్, తండ్రి సర్కార్
సెల్ : 9849546804

దస్తావేజు పోయినవి

కాకినాడ జిల్లా, తుని మండలం, తుని స॥రి॥, తుని మున్సిపాలిటీ, తుని పట్టణం, వీరవరం గ్రామం తాలూకు సర్వే నెం.173/2 రు దాఖలా కుచ్చర్లపాటి(లేటు) జగన్నాధరాజు, దాట్ల సూర్యనారాయణ రాజు గార్ల పేరున గల శ్రీ తుని స॥రి॥ వారి దస్తావేజు నెం.439/2006రు మరియు దీనికి చెందిన లింకు దస్తావేజు నెం. 95/1961 రు సదరు రెండు దస్తావేజులు తుని కొత్తపేట నేను మా కుచ్చర్లపాటి జగన్నాధరాజు నివాసం నుండి ద్విచక్రవాహనంపై జిరాక్సు తీయించుటకు వెళుతుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది వారికి తెలియపర్చగలరు.

దాట్ల సూర్యనారాయణరాజు , కుచ్చర్లపాటి సుధారాణి
దంతులూరి రూపాదేవి
సెల్ నెం.9032467899,సెల్ నెం.9381361611

ఒరిజినల్ లింక్ దస్తావేజు పోయినది

కుంచే సత్యవతి W/o.కుంచే జగదీశ్వరరావు జాంపేట, రాజమండ్రి తూర్పుగోదావరిజిల్లాలో నివసిస్తున్న నా యొక్క ఒరిజినల్ లింక్ దస్తావేజు నెం.**3325 / 1962**, **S.R.O.రాజమండ్రి** నెంబరు గల లింక్ దస్తావేజు ది. 20-09-2024వ తేదిన ధవళేశ్వరం బస్టాండ్ వద్ద జిరాక్స్ నిమిత్తం వెళు ్ళచుండగా ధవళేశ్వరం బస్టాండ్ వద్ద పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్కు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

కుంచే సత్యవతి
జాంపేట, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా
9849235265

మహారాజశ్రీ రామచంద్రాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No.952 / 2022, O.S.63 / 2020

Between:
మనూరి విజయ కళ్యాణి ...పిటిషనర్/వాది
మరియు
మచ్చా విజయ చంద్ర భాను,w/o గంగరాజు, గృహిణి, వయస్సు 35 సం॥లు, వెంకటాయపాలెం గ్రామం, ద్రాక్షారామం, రామచంద్రాపురం మండలం, డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,ఆంధ్రప్రదేశ్.
...రెస్పాండెంటు/ప్రతివాది.

పై నెంబరు వాజ్యములో 5వ రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీరు కోర్టు ద్వారా సమనులు పంపించనప్పటికి మీకు అమలు జరుగునందున పై నెంబరు గ్రంధములో పిటిషనర్/వాది దాఖలు చేసిన I.A.952/2022 రు పిటిషనులో కూడా మీకు సమనులు అమలు జరగనందున పై నెంబరు పిటిషన్ ది.22-10-2024 సం॥రం తేదిన వాయిదా అయివున్నది. కావునా మీరు ది.22-10-2024 సం॥రం తేదిన ప్రత్యేక్షముగా గాని, పరోక్షముగా గాని పైన ఉన్న కోర్టులో ఉదయం 10.30 గం.లకు హాజరు అయ్యి మీ వాదన తెలియపరచుకోవాలని కోరుకుంటున్నాము. ది.20-09-2024 సం॥రం తేదిన పై కోర్టు వారి ఆర్డర్ ప్రకారం ఈ ప్రకటన చేయబడుతుంది.

A.Satyanarayanacharyulu
Advocate

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

E.P.No.48 / 19, O.S.No.97 / 16

Between:
కోనాల వెంకటరెడ్డి
మరియు
డోకుబుర్ర సత్యం వగైరాలు
టు
1. డోకుబుర్ర సత్యం s/o. సారంగదరుడు వయసు 58 సంవత్సరములు, బలబద్రపురం పరిధి, బిక్కవోలు మండలం.
2. ఉండ్రాసు సత్యవతి w/o అప్పారావు, గృహిణి, వయసు 60 సంవత్సరాలు, ఏడిద, ఆలమూరు కోర్టు పరిధి, మండపేట మండలం.
3. కటకం వీరమ్మ w/o చిన్నోడు, గృహిణి, వయసు 57 సంవత్సరాలు, సింగంపల్లి, పెద్దాపురం కోర్టు పరిధి, రంగంపేట మండలం.

నోటీసు

పై నెంబర్ కేసులో పైన పేర్కొన్న ఒకటి మరియు మూడు రెస్పాండెంట్లుకు తెలియజేయునది ఏమనగా పై నెంబర్ కేసులో
ఉత్తరం సరిహద్దు 12 గజములు లేదా 10.973 మీటర్లు డోకు బుర్ర పుత్రయ్య గారి స్థలం బదులుగా 8 చదరపు గజములు లేదా 7.315 మీటర్లు పంచాయితీ వీధి షెడ్యూల్ ఆస్తిలో అని చదువుకోవలెను.
అదేవిధంగా
దక్షిణం సరిహద్దు 8 చదరపు గజములు లేదా 7.315 మీటర్లు పంచాయితీ వీధికి బదులుగా 12 గజములు లేదా 10.973 మీటర్లు డోకుబుర్ర పుత్రయ్య గారి ఖాళీ స్థలముగా చదువుకోవలెను.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
కెవి సుబ్బారెడ్డి
అనపర్తి డిహెచ్ఆర్ తరపు అడ్వకేట్
29-09-2024 సెల్ 9949035905

BEFORE THE HONOURABLE 23rd ASSISTANT CITY CIVIL COURT AT :: ALLIKULAM (CHENNAI)

O.S. No. 1850 of 2024

Atlas Textiles Export Private Limited, Represented by its, Managing Director, Mr.M.Nachimuthu ...Plaintiff

-Vs-

Dr.T.Kausalya Devi D/o.T.Dhanapathy Rao ...Defendant

To
Dr.Kausalya Devi D/o.T.Dhanapathy Rao, Meher Nilayam, Gandhi Nagar, Kakinada, Andra Pradesh -533004.
Sir/Madam,

Please take notice that the above said plaintiff has filed the above suit in O.S.No. 1850 of 2024 before the above mentioned Hon'ble court against you seeking to declare that, "The Document Number348 of 1983 mentioned in 2nd line of para 2 of page number 2 of Sale deed dated 05.08.1996 is to be read as Document number 349 of 1983 instead of Document number 348 of 1983". In the said suit the Hon'ble court directed me to take this notice on 30.09.2024and returnable by 29.10.2024. Accordingly this notice is given hereby. Hence you are requested to appear either in person or through an advocate on **29.10.2024** before the above said Hon'ble court at**10:30** AM. Failure of which the above case would be decided on merits in your absence.

M/S.V.S.USHA RANI
(COUNSEL FOR PLAINTIFF)